నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 01, ఏప్రిల్ 2024
పేజీలు: 04



# ధరావత్ తండాలో ఎండిన పంటలను పరిశీలించిన కేసీఆర్

బాధిత రైతు కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం

దారి వెంట బీఆర్ఎస్ శ్రేణుల హంగామా..

**దేవరుప్పుల (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 31:**

అన్నదాతకు అండగా నిలిచేం దుకు బీఆరెస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో ఎండిన పట పొలాలనలు పరిశీలించారు. సాగు నీటి మిగతా 2లో..



# మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి

## మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్) -మార్చి 31:**

మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని, మార్కెట్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించారు. కూరగాయల విక్ర య దారులతో మాట్లాడి వ్యాపారం తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు.



ఆశించిన మేర గిట్టుబాటు కావడం లేదని కూరగాయల అమ్మకందారులు ఎమ్మెల్యేకు తెలిపారు. మోడల్ మార్కెట్లో నాన్ వెజ్ అమ్మకాలు అతి త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, దీనిపై మున్సిపల్ అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మూత్రశాలలో త్రాగునీరు విద్యుత్ దీపాలు తదితర సమస్యలను విక్రయ

మిగతా 2లో..



# తీహార్ జైల్లో కవితను కేసీఆర్ పరామర్శిస్తే బాగుండేది

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

2లో..











# మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి

(మొదటిపేజీ తరువాయి..)

దారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా.. త్వరలోనే సమస్యలు పరిష్కరి స్తానని హామీనిచ్చారు. అనంతరం విక్రయదారుల వద్ద ఎమ్మెల్యే స్వయంగా కూరగాయలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ప్రతి మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ భవన సముదాయాల ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం ఒకే దగ్గర అన్ని వసతులతో కూడిన మోడల్ మార్కెట్ ఉండటం గర్వకారణమన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌తో పట్టణ విస్తరణ పట్ల అవగాహన పెంచుకోవాలని భవిష్యత్ తరాలకు సరిపోయే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మార్కెట్ పై భాగములో మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మున్సిపాలిటీకి ఆదాయవనరులు పెరుగుతాయని సూచించారు. మార్కెట్ చుట్టూ ప్రహరీ , మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లోని ఏకైక మున్సిపాలిటీ అయిన తొర్రూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అనేక విప్లవాత్మక మార్పులకు పూనుకుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, దొంగరి రేవతి శంకర్, కొలుపుల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్, బిక్షం గౌడ్, నల్లపు రాజు, తూనం శ్రావణ్ కుమార్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, ప్రవీణ్ గౌడ్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ధరావత్ తండలో ఎండిన పంటలను
# పరిశీలించిన కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

కొరతతో ఎండిపోయిన, అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీ లించేందుకు కేసీఆర్ చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా ధరావత్ తండాకు చేరుకుని ఎండిన పంటలను పరిశీలించి బాధిత రైతులను పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను ప్రభుత్వం అదుకునే విధంగా మీకు అండగా పోరాడుతామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు రాక నాలుగు ఎకరాల పంటను కోల్పోయిన మహిళా రైతు అంగోతు సత్తెమ్మ కేసీఆర్ ముందు తన గోడువెల్ల బోసుకుంది. బోర్లు వేసి నీళ్లు రాక పంటలు ఎండిపోయి దాదాపు నాలుగైదు లక్షల అప్పు అయిందని కేసీఆర్ ముందు విలపించారు. తన కొడుకు పెళ్లి పెట్టుకున్నా నని పంట ఎండిపోవడంతో చేతిలో చిల్లి గవ్వలేక ఎంతో ఇబ్బందులు పడుతున్నానని చెప్పుకో వడంతో తక్షణమే స్పందిం చిన కేసీఆర్ సత్యమ్మ కుమారుని వివాహ ఖర్చు నిమిత్తం ఐదు లక్షల రూపాయలను అక్కడికక్కడే ప్రకటించారు. రైతులు ధైర్యంగా ఉండాలని పోరాడి మన నీళ్లను మనం సాధించుకుం దామని.. 24 గంటల కరెంటును సాధించుకుందామని.. రైతు రుణమాఫీని, రైతు బంధు పోరాడి సాధించు కుందామని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి కేసీఆర్ సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పర్యటనకు బయలు దేరారు. కేసీఆర్ వెంట ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తదితరులు ఉన్నారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ నుంచి జనగామకు ప్రత్యేక బస్సులో బయలుదేరిన కేసీఆర్‌కు దారి వెంట భువనగిరి, ఆలేరు, జనగామలలో బీఆరెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఎదురెల్లి స్వాగతం పలికి హంగామా చేశారు. దాదాపు వంద కార్ల కాన్వాయ్‌తో సాగిన కేసీఆర్ బస్సు పొలం బాట పట్టింది.









# తీహార్ జైల్లో కవితను కేసీఆర్ పరామర్శిస్తే బాగుండేది

పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 31:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనగామ పర్యటనపై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించారు.కేసీఆర్ పర్యటన విడ్డూరంగా ఉంది.కేసీఆర్ పర్యటించిన పొలంలో వరుసగా నాలుగు బోర్లు వేయడం అనుమా నంగా ఉందన్నారు.పక్కనే పంట పొలంలో బోరులో నీరు వస్తోందన్నారు. కాళేశ్వరం కుంగడం వల్లే నీరు దిగువకు విడుదల చేశారు దీన్ని వాళ్ళ అలాగే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు, హరీష్ రావు, కేసీఆర్ పదిరోజుల వ్యవధిలో ఒక పొలంలో పర్యటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పర్యటన అంతా స్క్రిప్టెడ్ కావాలనే నీటి రాజకీయాలు చేస్తున్నారు.. అసెంబ్లీ లో అడుగుపెట్టని కేసీఆర్ ఇక్కడికి రావడం విడ్డూరంగా ఉంది అన్నారు. రైతులపై కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

# ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి మూల్యాంకనం ప్రారంభం..

**కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు – డాక్టర్ గోవిందరాజు డిఇఓ**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ నేటి ఫోకస్ న్యూస్ మార్చి 31**



మూల్యాంకనం చేయనున్న వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నిష్ణాతులైన సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు రాసిన పబ్లిక్ పరీక్షల పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభం కానుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో చేసిన ఏర్పాట్లు, కార్యక్రమంలో పాల్గొనే సిబ్బందులకు కేటాయించిన వసతులు, నిబంధనలు తదితర వివరాలను డిఇఓ గోవిందరాజులు ఆదివారం వెల్లడించారు.. పదో తరగతి పరీక్షల ఫలితాల విడుదలకు విద్యాశాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంది. విద్యార్థుల సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభించనుంది. దీనికి సంబంధించిన మూల్యాంకన కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్స్‌లో ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి 10వ తేదీ వరకు జరగనుంది. ఇందుకు సంబంధించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు సుమారు 1 లక్షల 53 వేల 753 పేపర్లు మూల్యాంకనానికి రానున్నాయి. దీని కోసం వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల నుండి 765 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో మూల్యాంకనం నిర్వహించే అసిస్టెంట్ ఎగ్జామినర్లతో పాటు వాటిని పరిశీలించడానికి చీఫ్ ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు క్యాంపు ఆఫీసర్‌గా, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లుగా వ్యవహరించనున్నారు. మరో 7 మంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లుగా ఉంటారు ముగ్గురు ఏఈలకు ఒక సీఈ, స్పెషల్ అసిస్టెంట్ విద్యార్థుల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయడానికి ముగ్గురు చొప్పున అసిస్టెంట్ ఎగ్జామినర్లను (ఏఈ) ఒక బృందంగా ఏర్పాటు చేస్తున్నారు. ముగ్గురు ఏఈలకు ఒక చీఫ్ ఎగ్జామినర్(సీఈ)తో పాటు ఒక స్పెషల్ అసిస్టెంట్ ఉంటారు. ఒక్కొక్క ఏఈ రోజుకు 40 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఏఈలు మూల్యాంకనం చేసి పత్రాలను సీఈలు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. విద్యార్థులు రాసిన సమాధానాలను పరిశీలించి వేసిన మార్కులను నిశిత పరిశీలన చేస్తారు. అదే విధంగా జవాబు పత్రాల్లో ఏఈలు వేసిన మార్కులను కూడి టోటల్ మార్కులను వేసే విధులను స్పెషల్ అసిస్టెంట్లు నిర్వహిస్తారు. ఈ విధంగా ఒక బృందం రోజుకు 120 సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులు వేయడంతో పాటు వేసిన మార్కులు సరిగా ఉన్నవి, లేనివి క్షుణ్ణం తనిఖీ చేస్తారు. క్యాంపు అధికారికి సహాయకులుగా సహాయ క్యాంపు అధికారులను నియమించారు. సీనియర్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు మూల్యాంకన విధుల్లో సీఈ, ఏఈ, స్పెషల్ అసిసెంట్లుగా ఉంటారు.

## 765 మంది టీచర్ల నియామకం

రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి జిల్లాకి వచ్చిన 1,53,753 పేపర్లలో స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో లాంగ్వేజ్ పేపర్లు, సబ్జెక్టుల పేపర్లు మూల్యాంకనం చేయనున్నారు. దీని కోసం 609 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో చీఫ్ ఎగ్జామినర్లుగా వంద మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా 609 మంది, స్పెషల్ అసిస్టెంట్లుగా 142 మంది, క్యాంప్ స్టాఫ్‌గా 14 మంది ఇలా మొత్తం 765 మంది విధులు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం చేయనున్నారు. విధులకు హాజరయ్యే సిబ్బందికి ఇప్పటికు బార్ కోడ్, ఇతర వాటిపై శిక్షణ ఇచ్చారు. వారికి కావాల్సిన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వ పరీక్షల విభాగం కల్పించనుంది.

## పక్కాగా నిబంధనల అమలు

10వ తరగతి మూల్యాంకనంలో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. మూల్యాంకనం పూర్తయ్యే వరకు అటు వైపు ఇతరులు రాకుండా ఆంక్షలు విధిస్తున్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. విధుల్లో పాల్గొనే సిబ్బంది సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను వెంట తీసుకెళ్లరాదనే నిబంధన పెట్టనున్నారు. టీచర్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు మూల్యాంకన కేంద్రంలో ఉండాల్సి ఉంది. వారికి అవసరమైన వసతులు కల్పించారు.

## పటిష్ట ఏర్పాట్లు

పదో తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 3 నుంచి నిర్వహించనున్నాం. దీనికి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం. మూల్యాంకన విధులకు హాజరయ్యే సిబ్బందికి శిక్షణ ఇచ్చాం. తాగునీరు, గదుల్లో లైటింగ్, ఫ్యాన్లు, టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం కనుక సిబ్బంది మార్కులు వేసే విషయంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు అన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

# మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బిజెవైయం నల్గొండ జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి




**నల్లగొండ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 31** : బి.జె.పి ఎమ్మెల్యేలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బి.జె.వై.యం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.జె.పి ఎమ్మెల్యేలు 8 మంది వెంకట్ రెడ్డి తో మరియు కాంగ్రెస్ అధిష్ఠానంతో అందుబాటులో ఉన్నారని చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మరియు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో డబ్బు అహంకారం చూపిస్తే నల్లగొండ అసెంబ్లీ ప్రజలు గతంలో ఓడించారు. మళ్లీ దొంగ హామీలను ఇచ్చి ఇప్పుడు ఆరు దొంగ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మళ్లీ మభ్యపెట్టి అధికారాన్ని తెచ్చుకున్నారు. మరియు ఇప్పుడు అధికార అహంతో భారతీయ జనతా పార్టీ 8 మంది ఎమ్మెల్యేలు మాతో టచ్లో ఉన్నారని ఏదైతే వ్యాఖ్యలు చేశారో, ఆ వ్యాఖ్యలు సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులతోని అందుబాటులో ఉండి రాజగోపాల్ రెడ్డికి సహకరించింది వాస్తవమా కాదా. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భారతీయ జనతా పార్టీకి ఒక కోవర్ట్ గా మరియు హోంగార్డుగా అభివర్ణించారు. మరియు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీని వెన్నుపోటు పొడుస్తున్నాడని మునుగోడు లో జరిగిన సభలో ఘాటుగా విమర్శించారు. ఇట్టి విషయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎప్పుడు కూడా భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులతో అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాకుంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి బలం బలగాన్ని తీసుకొని భారతీయ జనతా పార్టీలో చేరానని జాతీయ నాయకులకు హామీ ఇచ్చింది. వాస్తవమా కాదా. ఈరోజు తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు పక్కనపెట్టి నిరుద్యోగుల సమస్య పక్కనపెట్టి విద్యార్థుల సమస్యల పక్కనపెట్టి మరియు రైతుల సమస్యలు పక్కనపెట్టి ఈరోజు ఇతర పార్టీల మీద మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అందుబాటులో ఉన్నారని విమర్శ చేయడం తగదు. ఏదైతే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు పథకాలు నల్గొండ జిల్లా ప్రజలకు అందే విధంగా సహకారం చేయాలి లేకుంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని భారతీయ జనతా యువ మోర్చా నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తిరగనియ్యకుంట అడ్డుకుంటామని తెలియజేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహార శైలి కాంగ్రెస్ పార్టీకి బస్మాసురుడుగా వివరిస్తున్నాడని అన్నారు. మరియు ఇలాంటి అర్థంలేని వ్యాఖ్యలు చేసే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని బి.జె.వై.యం జిల్లా కమిటీ హెచ్చరిస్తున్నది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి రేవెల్లి కిరణ్ మాట్లాడుతూ బి.జె.పి, బి.జె.వై.యం కార్యకర్తలు ఒక ఎమ్మెల్యే, మంత్రి తో సమానమని మా కార్యకర్తలను కొనే దమ్ము నీకాడ లేదు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఒక జాతీయ భావాలతో దేశభక్తితో కలిగి ఉంటారు. కోమటిరెడ్డి లాగా పదవి వ్యామోహంతో ఉండరు అని విమర్శించారు. రానున్న రోజుల్లో పద్ధతి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి.జె.వై.యం సెక్రటరీ శాంతి స్వరూప్, బుడుగ భరత్, నగర అధ్యక్షులు దుబ్బాక సాయి, నరేష్, బి.జె.పి మీడియా కన్వీనర్ గడ్డం మహేష్ పాల్గొనడం జరిగింది..

# నవోదయ ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్

**అభినందలు తెలిపిన కరస్పాండెంట్ ఎద్మ హలరాజు**




**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ మార్చి 31** : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 2024- 25 విద్య విద్యా సంవత్సరముకు నిర్వహించే నవోదయ ఫలితాలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే విజయదృందవి మోగించిన అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాల విద్యార్థులు. జిఎన్ఆర్ ఆదిత్య కరస్పాండెంట్ హలరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక నవోదయ ప్రవేశ శిక్షణ శిబిరంలో అచ్చంపేట నియోజకవర్గం లోని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు అత్యంత తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి శిక్షణను ఇస్తూ బీద వర్గాలకు చెందిన కుటుంబ కుల పిల్లలను మెరుగైన శిక్షణ ఇస్తూ నిరంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చక్కటి క్రమశిక్షణతో హరిచ్చలు రాసే విధంగా మెలకువలు నేర్పించి నిరంతరం ఉపాధ్యాయులు దగ్గరుండి చూసుకునే విధంగా విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు పునాది వేస్తూ ప్రతిక్షణం విద్యార్థుల యొక్క భవితవ్యం కోసం తోడ్పాటు అందిస్తున్న జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ యజమాన్యం మరియు ఉపాధ్యాయులు వారి యొక్క కృషిని గుర్తించిన విద్యార్థులు వారి భవిష్యత్తు నిర్ణయాల కోసం పట్టుదలతో చదువుకొని నవోదయ ప్రవేశ పరీక్షలతో ఉపాధ్యాయులు నేర్పించిన మెలకువలను పాటించి పరీక్ష రాయడం జరిగినది ఈ పరీక్షలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అత్యధికంగా 9 మంది విద్యార్థులు సీట్లు సాధించిన ఏకైక పాఠశాల జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ గా నిలిచినది. ఈ సందర్భంగా విద్యార్థులకు నవోదయ బోధించే ఉపాధ్యాయులు అయిన కన్నె రమేష్, జి మహేష్,ఎస్కె గౌస్ పాషాలను జేఎన్ఆర్ పాఠశాల కరస్పాండెంట్ వై హాలరాజుగ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# కుల మత ప్రాంతం బేధం లేకుండా, అన్ని మతాలను గౌరవించడమే సమ సమాజ ధ్యేయం

**ఘనంగా వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం**

**ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కుల మత ప్రాంతం బేధం లేకుండా, అన్ని మతాలను గౌరవించడమే సమ సమాజ ధ్యేయమని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని 7వ వార్డు తిరుమలగిరిలోని వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని, మరియు అదేవిధంగా తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ మూర్తి, నాగేశ్వరరావు ల ఆహ్వానం మేరకు బోయిన్ పల్లి, బాపూజీ నగర్ లోని ఈస్టర్ పర్వదినని పురస్కరించుకొని, చర్చిలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... కుల మత బేధం లేనప్పుడే సమ సమాజం బాగుపడుతుందని అన్ని మతాలను గౌరవించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. శ్రీ గణేష్ ను వివిధ ఆలయాల నిర్వాహకులు, పాస్టర్లు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ గణేష్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధనావత్ రవీందర్ నాయక్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే







**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 31 :** మిర్యాలగూడ మండలం జంకు తండ గ్రామానికి చెందిన ధనావత్ రవీందర్ నాయక్( వయస్సు 44 సంవత్సరాలు) గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం ఉదయాన్నే తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట మిర్యాలగూడ మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, తాజా మాజీ సర్పంచ్ మాలావత్ రవీందర్ నాయక్, భిక్ష నాయక్, శంకర్ నాయక్, పట్టాభిరామ్, భగవాన్ తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికల సమీక్షా సమావేశం

### సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 3వ వార్డు కారా నాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమీల్ ఆధ్వర్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు మరియు కంటోన్మెంట్ బై ఎలక్షన్ ల గురించి ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సమావేశనికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పట్నం రినేష్ రెడ్డి, మరియు కంటోన్మెంట్ సీనియర్ నాయకులు శ్రీగణేష్ లు హాజరయ్యారు. శ్రీగణేష్ మాట్లాడుతూ... మల్కాజ్ గిరి లోక్ సభా నియోజకవర్గం ప్రపంచంలోనే అతిపెద్ద లోక్ సభ నియోజకవర్గం, ఇది మినీ భారత్, భారతదేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఎక్కువ గా ఈ నియోజకవర్గంలో నివసిస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గతంలో ప్రాతినిధ్యం వహించిన పార్లమెంట్ నియోజకవర్గమని గుర్తు చేశారు. లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని మరియు కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజలు అందరూ ఆదరించి సహాయ సహకారాలు అందించి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ ఆయుబ్ ఖాన్, ముంతీజ్ అలీ ఖాన్, అశ్రఫ్, శ్రీను మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవు










**దామరచర్ల ( నేటి ఫోకస్ న్యూస్) మార్చి 31 :** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీలు చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి, డాక్టర్స్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందిపై మండిపడటం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు అత్యవసర సమయంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళడానికి సమయం పడుతుంది కాబట్టి స్థానికంగా గ్రామాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తుంటారు.. అలాంటిది వైద్యులు అందుబాటులో లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారు.. ఇకపై వైద్యులు అందుబాటులో లేరని మాకు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరలో బత్తుల లక్ష్మారెడ్డి







**దామరచర్ల (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 31 :** దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ శ్రీ పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 31:** బోనకల్ తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి బండి రామారావు,కళావతి ల కుమారుడు బండి గోపి ప్రఫుల్ – వైష్ణవిల వివాహ రిసెప్షన్ బోనకల్ లోని ఎస్.ఆర్. కల్యాణ మండపంలో జరుగుతున్న సందర్భంగా నూతన వధూవరులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రావుట్ల సత్యనారాయణ, నందమూరి సత్యనారాయణ,మైనేని రవి కుమార్,తుళ్లూరు కొండలరావు, పాపినేని వెంకటయ్య,మందా నరేందర్,తూము పురుషోత్తం మండేపూడి



గోర్కె ,ఏసుపోగు నాగేశ్వరరావు,సంద్ర ప్రసాద్, మామిళ్ళ కొండలు, గుడిమళ్ల వెంకటేశ్వర్లు,చింతమనేని వెంకటేశ్వర్లు,పార వెంకటేశ్వరరావు, రావూరి మంగయ్య, బొగ్గవారపు రామచంద్రయ్య, గుడిమళ్ల నరసింహ రావు, గుడిమళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు సరికాదు

### కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరభద్రం గౌడ్

**మరిపెడ(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 31:** సోషల్ మీడియా వేదికగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ పై చేస్తున్న తప్పుడు ఆరోపణలు సరికాదని ఎల్లంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గండి వీరభద్రం గౌడ్ అన్నారు.ఆదివారం కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి పార్టీ అని, పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. మొదటినుంచి పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలకు కూడా కాంట్రాక్ట్ పనులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల కోసం నాడు ప్రతిపక్ష నాయకుడిగా నేడు అధికార పక్షం తరపున ప్రజల కోసం అహర్నిశలు పని



చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పై తప్పుడు ఆరోపణలు చేయడం శ్రేయస్కరం కాదన్నారు. అక్రమాలకు ఎమ్మెల్యే అడ్డుకట్ట వేస్తున్నారన్న అక్కసు తో ఇలాంటి వ్యక్తిగత ఆరోపణలకు పూనుకున్నారని ఆయన మండిపడ్డారు. ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలను ఎల్లంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు గండి వీరంభద్రం గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో గ్రామ యూత్ అధ్యక్షులు గండి అనిల్,యూత్ నాయకులు గండి బుచ్చిబాబు, మహేష్, మహేష్, శ్యామ్, శివలింగయ్య, వెంకన్న, మనోజ్, వంశీ, మధు, పూణేష్ తదితరులు పాలొగొన్నారు...

# నల్లమట్టి తరలించడంలో వారే దిట్ట



- అధికారులంటే భయం లేదు
- అడ్డొస్తే అంతు చూస్తాం..
- రంగాపూర్ ప్రధాన చెరువు నుండి నల్లమట్టిని తరలిస్తున్న దళారులు
- మౌనం వహిస్తున్న సంబంధిత అధికారులు
- చెరువులో ఎక్కడ చూసినా గుంతల మయం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 31:

**అధికారులు అంటే భయం లేదు..** వారికి ఎవరైనా అడ్డు వస్తే మీ అంత చూస్తాం.. అంటూ ఇష్టానుసారంగా నల్ల మట్టిని తరలిస్తూ దళారులు కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో ప్రధాన చెరువు నుండి నల్ల మట్టిని విచ్చలవిడిగా తరలిస్తున్నారు. ఇట్టి విషయంపై గత వారం రోజుల క్రితం సంబంధిత రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీచేసిన ఎవరికి అదురు లేదు బెదురు లేదు అన్న విధంగా జెసిపి యంత్రాల సహాయంతో శనివారం రాత్రి 60 నుండి 70 ట్రాక్టర్లు పెట్టి నల్ల మట్టిని తరలిస్తూ కాబట్టి లకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి విషయంపై రంగాపూర్ గ్రామ ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఓ పక్క అధికార పార్టీ అండదండలు దళారులకు ఆజ్యం వస్తుండడం వల్ల వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా నల్లమట్టిని తరలిస్తున్నరని ఆరోపణలు క్షేత్రస్థాయిలో వినిపిస్తున్నాయి. ఇలానే కొనసాగితే చెరువు మొత్తం గుంతలు గుంతలు స్వరంగం మాదిరిగా అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆరోపిస్తూ మండిపడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మౌనం వహించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా మా చెరువులో నుండి మట్టిని తరలిస్తే ఊరుకోమని గ్రామస్తులు అడ్డు తిరుగుతే మీ అంతు చూస్తాం దమ్ముంటే ఆపండి అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రామానికి చెందిన వారు అంటున్నారు. ఏమి చేయలేక గ్రామస్తులు కూడా మౌనంగా ఉండి పోతున్నారు. రాత్రికి రాత్రే వందల ట్రాక్టర్లు పెట్టి నల్ల మట్టిని తరలించడం దళారులకు కొత్తేమి కాదని దీన్ని బట్టి అర్థమవుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా వారు స్పందించి నల్ల మట్టిని తరలిస్తున్న దళారులపై వేటు వేస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని నియోజకవర్గం ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.







# దొంగిలించింది ఒకరు.. ఒళ్లంతా గాయాల పాలైంది మరొకరు..

- దొంగతనం నెపంతో బాలుడు చితకబాదిన వైనం..
- అనుమానంతో ఒళ్లంతా గాయపరిచారు..
- బాలుడు తల్లి నిమ్మ ఆవేదన..
- ఇంట్లో నుండి డబ్బులు తీసుకొచ్చింది సొంత కుటుంబానికి చెందిన బాలుడే..
- ఒళ్లంతా గాయాలు భరించలేకనే దొంగతనం నేనే చేశానన్న బాలుడు రంజిత్
- ఫిర్యాదు వస్తే దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేస్తా: పదర ఎస్సై రాజు





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 31:** 1దొంగలించింది ఒకరైతే నేరం నువ్వే చేశావంటూ ఓ 11 ఏళ్ల మైనర్ బాలుడిని ఒళ్లంతా చితకబాదిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అందుకు సంబంధించిన బాధితుడైన బాలుడు రంజిత్ తల్లి నిమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం ఇప్పలపల్లి గ్రామం లో గానుగపెంట కు చెందిన మేనవత్ బిసాన్ కుమారుడు శివ తో అదే గ్రామానికి చెందిన రాత్లావత్ రంజిత్ 10 అనే బాలుడుతో పాటు మరో ముగ్గురు రోజు కలిసి ఉండేవారాని తల్లిని తెలిపింది. శివ బాబాయ్ ఇంట్లో గత వారం రోజుల క్రితం 70 వేల రూపాయలు దొంగతనం చేసి ఆ ఐదుగురు రోజువారీగా విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఉండడంతో అనుమానంతో శివ బాబాయ్ ఇంట్లో దాచిపెట్టిన డబ్బులు చూడడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు. చివరికి శివ తో పాటు ఉన్న రంజితులు శివ తండ్రి పట్టుకొని ఆదివారం ఉదయం డబ్బులు మొత్తం నువ్వే దొంగలించావని కొంతమంది రంజిత్ ఒల్లంతా గాయాలు పాలు చేశారని రంజిత్ తల్లి ఆవేదనతో నేటి ఫోకస్ న్యూస్ తో ఆదివారం తెలిపింది. బాలుని అని చూడకుండా ఒళ్లంతా గాయాల పాలు చేయడంతో పాటు నా కుమారుడు దెబ్బలు తాళలేక నాకు 3000 రూపాయలు ఇవ్వడం జరిగిందని చెప్పడంతో వదిలి పెట్టారని నిమ్మ తెలిపింది. ఒళ్లంతా గాయాలు కావడం పట్ల వాటి నొప్పులు భరించలేక అడవిలో చెట్టుకు ఉరేసుకో పోయాడని తెలిపారు. చేయని తప్పుకు నా కుమారుని చిత్రహింసలు గురిచేసి నందుకు ఆ తల్లి బోరున విలపిస్తూ తెలిపింది. అంతటితో ఆగకుండా వారు కరెంటు షాక్ పెట్టడం జరిగిందని తెలిపింది.

**పదర ఎస్సై రాజు వివరణ కోరగా..**

ఇప్పలపల్లి గ్రామం గానుగపెంట కు చెందిన విషయంపై పదర ఎస్సై రాజును నేటి ఫోకస్ న్యూస్ వివరణ కోరగా.. ఇప్పలపల్లి గ్రామంలో నేనావత్ బిసన్ ఇంట్లో రూ. 70 వేలు దొంగిలించింది వారి కుటుంబనికి చెందిన శివ బాలుడని, ఆ వ్యక్తి తాను తెచ్చిన డబ్బులు మరో ఐదు మంది పిల్లలకు కొంత పంచాడని, ఈ క్రమంలో అందరూ కలిసి ఒక బాలుడిపై దాడి చేశారని, అది సరైన పద్ధతి కాదని ఎస్ఐ తెలిపారు. ఏదైనా జరిగినప్పుడు పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకొని డబ్బుల నేపథంతో బాలుని చితకబాదడం చట్టరీత్యా నేరమన్నారు. డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంపై డబ్బులు పోయిన బాధితుడు కేసు నమోదు చేయొద్దని ఎలాగైనా డబ్బులు ఇప్పించే ప్రయత్నం చేయండి అని కోరడం జరిగిందన్నారు. దెబ్బలు తిన్న బాలుడి రంజిత్ కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి ఫిర్యాదు ఇప్పటివరకు అందలేదని ఎస్ఐ తెలిపాడు.

# అపజయమే విజయానికి దిక్సూచి!

పరీక్షల కాలం ముగిసింది. ఇక ఫలితాలే తరువాయి. ఈ కోణంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల, మీది మిక్కిలి స్నేహితుల, తోటి సమాజమంతా ఉత్తమ ఫలితాలు సాధించిన ఆయా విద్యాసంస్థలపై మరీ ముఖ్యంగా టాపర్స్ గా నిలిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం షరా మామూలే. ఏళ్లకు ఏళ్లుగా తమ కృషికి కొలమానంగా అంతకుమించి ప్రమాణంగా ఫలితాలు ఉండటం సర్వసాధారణమైనప్పటికిని, కొన్ని ప్రత్యేక పరిస్థితులరీత్యా ఫలితాలు తారుమారవటమనేది ఎన్నోసార్లు మన అనుభవాల్లోకి వచ్చేదే.

ఇటీవలికాలంలో కరోనా నేపథ్యంలో ఏర్పడిన విద్యా వ్యవస్థ మందగమనం ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నది. ఆ పీరియడ్‌లో ఏర్పడిన విద్యాఘాతుకం ప్రభావం ఇప్పటికినీ అక్కడక్కడ ఆశ్చర్యాన్ని కలిగిస్తూనే ఉన్నది. ప్రధానంగా విద్యార్థులంతా ఎంతగానో కష్టపడినా,వారు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేకపోవడంతో ఏదో కోల్పోయామన్న బెంగతో ఓ అనిశ్చితస్థితిలోకి జారిపోవడం అంతేకాకుండా, తీవ్రమనోవేదనకు గురికావడం సర్వత్రా వినిపిస్తున్న వార్తలే. తోటి స్నేహితుల వద్ద తలెత్తుకోలేక కొందరు సున్నిత మనస్కులు తీవ్ర మానసిక ఆందోళనకు గురికావడాన్ని నివారించే క్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి కొండంత ధైర్యన్నివ్వాలి. సమీప భవిష్యత్తులోనే సరిదిద్దుకొనే అవకాశం వుందన్న మనోనిబ్బరాన్ని వారిలో కలిగించాలి. అపజయాలే విజయాలకు తొలిమెట్టనియూ, చరిత్రలో పరాజితులందరు భావి కాలంలో విజేతలైన చరిత్రను సైతం వారికి చెప్పగలగాలి.

సున్నిత మనస్కులైన విద్యార్థులకు ఓదార్పే కొండంత భరోసానిస్తుందటలో సందేహం లేదు. వ్యక్తిగత అభిరుచుల రీత్యా, ఒక్కొక్కరు ఒక్కొక్క సబ్జెక్టులో వీక్ గా ఉండటం మూలాన, పూర్తిస్థాయి ఫలితాన్ని చూస్తే కొద్ది తేడాతో ర్యాంకు తారుమారవుతుంది. పబ్లిక్ పరీక్షలు రాసే సమయంలో పడిన భయాందోళన, నిద్రలేమితనం, నిరుత్సాహం,వాతావరణ పరిస్థితులు కొంగ్గొత్త వాతావరణంలో పరీక్షలు రాయడం మూలాన వారు తెలియని ఫోబియాతో కూడా కొందరు విద్యార్థులు కొట్టుమిట్టాడుతుంటారు. కాబట్టి పరీక్షల అనంతరం ఈ సంధికాలంలోనే ఫలితాలు వచ్చే ఈ సమయంలో తల్లిదండ్రులంతా తమ సంతానానికి దగ్గరవడంతో పాటుగా వారి సాన్నిహిత్యంలోనే వుండటం పలురకాల సమీక్షలతో వారిని ముందస్తుగా ప్రేరేపించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతులుగా తీర్చిదిద్దే అవకాశమూ లేకపోలేదు.ఈ అత్యంత సున్నితమైన వ్యవహారాన్ని చాకచక్యంగా, నైపుణ్యంగా నివారించే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర గణనీయమైనది.అదే స్థాయిలో విద్యార్థుల పాత్ర కూడా మరువలేనిది. తోటి సమాజం కూడా వారికి కొండంత అండగా నిలిచి, వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆశిద్దాం.



**-పరాంకుశం శ్రావ్య (ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్) గాంజెస్ వ్యాలీ స్కూల్-మియాపూర్, హైద్రాబాద్**

# కాంగ్రెస్‌కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంపూర్ణ మద్దతు

- రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలి
- తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి
- కెసిఆర్ చేసిన పొరపాట్లను రేవంత్ రెడ్డి చేయకుండా తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి: జస్టిస్ చంద్రకుమార్
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో అనేక తీర్మానాలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని, జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారులను, రైతులను, విద్యార్థులను, విస్మరించడం జరిగింది కాబట్టే, అధికారం కోల్పోయారన్నారు. సలహాలు సూచనలు ఇవ్వడానికి ప్రగతి భవన్ కు వెళితే ఒక జడ్జి అయిన తనకే అవకాశం ఇవ్వలేదని ఆయన చెప్పారు. గత ముఖ్యమంత్రి చేసిన పొరపాట్లు రేవంత్ రెడ్డి చేయకూడదని అన్ని వర్గాల ప్రజలతో సమన్వయంతో ముందుకు వెళ్లాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, మరియు 16 డిమాండ్లతో కూడిన వాటిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు ఉద్యమాలలో పాల్గొన్నారని, కేసులు అయితే ఉద్యోగాలు రావోఏమో అని, కేసులు కాకుండా జాగ్రత్త పడ్డ విద్యార్థులందరికీ న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఉప్పలేటి రాజేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, సురేందర్ రెడ్డి, జనార్ధన్, చందు పాషా, మీసాల ఎల్లేష్, వివిధ జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

